- సివిల్స్ ప్రిలిమ్స్ దరఖాస్తు గడువు పొడిగింపు
- ఎస్సీ వర్గీకరణ కమిషన్ కాలపరిమితి పెంపు
- మార్కెట్‌ను ముట్టడించిన పసుపు రైతులు
- జేఎన్టీయూ వైస్‌చాన్స్‌లర్‌గా టీకేకేరెడ్డి
- యూట్యూబర్ రణ్‌వీర్‌పై సుప్రీం ఆగ్రహం

-లోపలి పేజీల్లో..



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



బుధవారం WEDNESDAY 19.2.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 255 ‖ వెల (Price) రూ.6.50


షష్ఠి

బుధవారం, సూర్యోదయం: 6-41, సూర్యాస్తమయం: 6-19. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: షష్ఠి ఉదయం 7-33 వరకు, తదుపరి సప్తమి. నక్షత్రం: స్వాతి ఉదయం 10-39 వరకు, తదుపరి విశాఖ. వర్జ్యం: సాయంత్రం 4-55 నుంచి సాయంత్రం 6-42 వరకు. రాహుకాలం: పగలు 12-29 నుంచి పగలు 1-57 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-06 నుంచి పగలు 12-53 వరకు. అమృతకాలం: రాత్రి 3-39 నుంచి తెల్లవారుజామున 5-26 వరకు. శతభిష కార్తె పగలు 12.25 గంటలకు.


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




### రుణాలు కట్టలేదని ఇండ్ల తలుపులు, మోటర్ స్టార్టర్లు గుంజుకపోతున్నరు

# రేపు పుస్తెలతాళ్లూ లాక్కెళ్తరా?

*ఆడబిడ్డల పెండ్లికి లక్ష రూపాయలు, తులం బంగారం, మహిళలకు నెలకు 2500, ఆడపిల్లలకు స్కూటీలు, రైతు కూలీలకు 12 వేలు, ఉచిత విద్యుత్తు, రూ.500 గ్యాస్ సబ్సిడీ హామీలిచ్చి ఎగ్గొట్టిన రేవంత్ సర్కార్‌కు స్థానిక ఎన్నికల్లో బుద్ధిచెప్పాలె. ఓట్లకోసం వచ్చే కాంగ్రెస్ నేతల్ని నిలదీయాలె.*

*-కేటీఆర్*

## రాష్ట్రంలో కాంగ్రెస్ దుర్మార్గపు పాలన: కేటీఆర్

- పాలమూరు జిల్లాను పచ్చగా మార్చింది కేసీఆరే
- 420 దొంగ హామీలతో సీఎం అయిన రేవంత్
- ఇచ్చిన మాట మరచి.. అరొకరగా రుణమాఫీ
- అందుకే రాష్ట్రంలో పెరిగిన రైతు ఆత్మహత్యలు
- విద్యార్థుల ప్రాణాలు పోతున్నా పట్టని సర్కారు
- కులగణన దగా.. బీసీలను మోసం చేసే కుట్ర
- రియల్ ఎస్టేట్ తప్ప రేవంత్‌కు స్టేట్‌పై సోయేలేదు
- భూదందాల్లో నిమగ్నమైన ముఖ్యమంత్రి, బ్రదర్స్
- ఫోర్త్, ఫ్యూచర్ సిటీ చుట్టూ వేల ఎకరాలు కొన్నరు
- 35 సార్లు ఢిల్లీ వెళ్లిన సీఎం.. 35 పైసలైనా తేలేదు
- ఆమనగల్లు రైతు దీక్షలో నిప్పులు చెరిగిన కేటీఆర్
- స్థానిక ఎన్నికల్లో రేవంత్‌కు బుద్ధి చెప్పాలని పిలుపు

రంగారెడ్డి, ఫిబ్రవరి 18 (నమస్తేతెలంగాణ) : రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన సాగుతున్నదని, రుణాలు చెల్లించలేదన్న కారణంతో రైతుల ఇండ్ల తలుపులు, కరెంటు బిల్లులు చెల్లించలేదని వ్యవసాయ మోటర్ల స్టార్టర్లు కూడా గుంజుకపోతున్నారని, పరిస్థితి ఇలాగే ఉంటే అప్పులు కట్టలేదని రేపు ఆడబిడ్డల మెడలోంచి పుస్తెల తాళ్లు కూడా తెంపుకొని పోయే దుస్థితి దాపురిస్తుందని › 2వ పేజీలో



## నేడు బీఆర్ఎస్ భేటీ

- తెలంగాణభవన్‌లో రాష్ట్ర కార్యవర్గ విస్తృత సమావేశం
- పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సంరంభానికి సమాయత్తం
- భవిష్యత్తు కార్యాచరణపై అధినేత కేసీఆర్ దిశానిర్దేశం
- కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటానికి అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించే అవకాశం

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన బుధవారం పార్టీ కీలక సమావేశం జరగనున్నది. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులే కాకుండా ఇతర రాజకీయ పార్టీలు ఈ సమావేశంపై ఆసక్తితో ఎదురుచూస్తున్నాయి. 2001 ఏప్రిల్ 27న ఆవిర్భవించిన బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం › 5వ పేజీలో

### బడి పిల్లలకు 'కేసీఆర్' స్వీటు.. టీచర్‌పై సర్కార్ వేటు!

- కేసీఆర్ బర్త్‌డే రోజు స్కూల్‌లో మొక్కలు నాటి, చాక్లెట్లు పంచిన బీఆర్ఎస్ నాయకులు
- అనుమతించిన ఉపాధ్యాయిని సస్పెన్షన్ › 10

**ఇప్పటికి రాలిన మట్టిపూలు 430**

### ఇద్దరు రైతుల ఆత్మహత్య

- సాగు నీరందక ఎండిన పంట
- ప్రాణం తీసుకున్న కౌలు రైతు
- దిగుబడులు రాక అప్పులపాలు
- జనగామ రైతు బలవన్మరణం › 3

కేసు వాదిస్తూ న్యాయవాది

### హఠాన్మరణం

హైకోర్టులో గుండెపోటుతో కుప్పకూలిన వేణుగోపాలరావు › 8



# రెక్కలిరిగిన రియల్టీ

## హైదరాబాద్‌లో 22% పడిపోయిన ఇండ్ల అమ్మకాలు

- నాడు నిర్మాణరంగ రారాజు.. నేడు కుదేలు
- 3 నెలల్లో అమ్ముడైనవి 16 వేల యూనిట్లే
- ఒక్క ఏడాదిలో 5 వేల యూనిట్ల తగ్గుదల
- పడిపోయిన కొత్త ప్రాజెక్టుల లాంచింగ్
- సర్కార్ సహకరిస్తేనే మార్కెట్ పురోగతి
- రియల్ ఎస్టేట్ సంక్షోభం వాస్తవమేనన్న క్రెడాయ్-సీఆర్ఈ మ్యాట్రిక్స్ నివేదిక
- ప్రభుత్వ వైఫల్యాలపై పరోక్షంగా ప్రస్తావన

హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 18 (నమస్తే తెలంగాణ): ఒకప్పుడు రియల్ ఎస్టేట్‌కు స్వర్గధామం లాంటి హైదరాబాద్ ఇప్పుడు ఆపసోపాలు పడుతున్నది. నాడు ఎకరం రూ.వంద కోట్లకు విక్రయించిన స్థాయి నుంచి నేడు ఏడాదిలో 70 వేల యూనిట్లను కూడా విక్రయించుకోలేని స్థాయికి దిగజారింది. 2023లో అసెంబ్లీ ఎన్నికల హడావుడితో మొదలైన మార్కెట్ స్తబ్ధత.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత కూడా కొనసాగుతున్నది. కాంగ్రెస్ సర్కారు తీసుకున్న అస్పష్టమైన నిర్ణయాలు, హైడ్రా కూల్చివేతలు, తిరోగమన విధానాలు మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపాయి. దీంతో ఒకప్పుడు రియల్టీలో రారాజుగా వెలిగిన హైదరాబాద్ రియల్టీ రంగం కట్టిన ఇండ్లనూ అమ్ముకోలేని దీనస్థితికి చేరింది. ఫలితంగా › 10వ పేజీలో

### కేసీఆర్‌కు పేరొస్తదా.. చేసేయ్ డిలీట్!

- కేసీఆర్ పాలనను మెచ్చిన నివేదికలను తొలగిస్తున్న కాంగ్రెస్ సర్కార్
- పదేండ్ల ప్రగతి నివేదిక, సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్ ఇప్పటికే డిలీట్
- గత పురోగతిని ప్రతిబింబించే ఫొటోలు, వీడియోలు మాయం › 6
- తాము ఇచ్చిన గణాంక నివేదిక కూడా వెబ్‌సైట్ నుంచి తొలగింపు



## అర్ధాకలి 'అన్నపూర్ణ'!

- 23 అన్నపూర్ణ కేంద్రాలను మూసేసిన కాంగ్రెస్ సర్కార్
- రూ.5 భోజన కేంద్రాలు 150 నుంచి 127కు కుదింపు
- అధికారుల పర్యవేక్షణ కరువు.. తగ్గిన భోజనం నాణ్యత
- ఒక్కో కేంద్రం నుంచి 300 మందికీ అందించలేని దుస్థితి
- కేసీఆర్ హయాంలో పథకానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు › 6

ఆరు నెలల్లో మహిళలకు

### క్యాన్సర్ టీకా

కేంద్ర మంత్రి ప్రతాప్‌రావ్ జాదవ్ వెల్లడి › 7

బీపీ, షుగర్, క్యాన్సర్‌కు

### ఉచిత స్క్రీనింగ్

- 20 నుంచి దేశవ్యాప్తంగా పరీక్షలు
- కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడి › 7

### షుగర్‌కు సెల్ థెరపీ

ఇన్సులిన్ ఉత్పత్తిని పునరుద్ధరించే కొత్త విధానాన్ని కనుగొన్న పరిశోధకులు


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 60 | 80 | 148 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 102 | 168 |

Conditions Apply.
Issued in the interest of consumers






IIFL FINANCE

కల మీది. గోల్డ్ లోన్ మాది.

తక్కువ వడ్డీ రేట్లు*

*నియమాలు మరియు షరతులు వర్తిస్తాయి

63 9111 9111


